



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 16 ఏప్రిల్ 2025 పేజీలు 11


# 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి


## - అధికారులను ఆదేశించిన కలెక్టర్ సి.నారాయణరెడ్డి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపూ కలెక్టర్ ప్రతిమా సింగ్, డిఆర్ఓ సంగీత, ఆర్డీఓలు అనంతరెడ్డి, చంద్రకళ, జగదీశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డిలతో పాటు మున్సిపల్ కమిషనర్లతో, మండలాల ఎమ్మార్వోలతో, భూ భారతి, కొత్త ఆర్ఓఆర్ చట్టం అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్.ఓ.ఆర్) - భూమి హక్కుల రికార్డు, భూ భారతి - కీలక అంశాలు, భూ భారతి - ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు, ఆర్ఓఆర్‌లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ - మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామా రెవిన్యూ రికార్డులు వంటి పలు అంశాలపైన రెవెన్యూ అధికారులకు ప్రొజెక్టర్ కలెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. భూమిపై ఎవరికి, ఎలాంటి హక్కుల వివరాలు, గ్రావాల వారిగా గ్రామంలో ఉన్న భూమి యజామానులు, వారు కలిగి ఉన్న భూమి వివరాలను తెలిపే రికార్డు అని అన్నారు. అంతే కాకుండా దీన్ని భూయజమానుల రికార్డు కూడా అన్నవచ్చున్నారు. నేటి నుండి ప్రతి భూముల రిజిస్ట్రేషన్ ఈ రికార్డు ఆదారంగానే జరుగుతుందన్నారు. ప్రభుత్వం రైతులకు చేసే మేలు ఏదైన దీని ప్రకారమే అందబడుతాయన్నారు. మిగతా 2లో

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ మ్యూజిషియన్ ర్యాలీ - 2025

- వాయుసేనలో మ్యూజిక్ టాలెంట్‌కు అరుదైన అవకాశం
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): భారత వాయుసేన (ఐఎఫ్) అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) పోస్టుల భర్తీ కోసం 2025 సంవత్సరానికి సంబంధించిన మొదటి ఇన్‌టేక్ కింద రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించనుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఏప్రిల్ 21 ఉదయం 11:00 గంటల నుంచి మే 11 రాత్రి 11:00 గంటల వరకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందని మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు.ర్యాలీ వివరాలు: జూలై 3 నుంచి 12 వరకు జరగనున్న ఈ ర్యాలీ, న్యూఢిల్లీలోని 2 ఎయిర్‌మెన్ సెలెక్షన్ సెంటర్, బెంగళూరులోని 7 ఎయిర్‌మెన్ సెలెక్షన్ సెంటర్‌లలో నిర్వహించనున్నారు.అర్హతలు:వయస్సు: 2004 జూలై 2 నుంచి 2007 జనవరి 2 మధ్య జన్మించిన అభ్యర్థులు అర్హులు.విద్యార్హత: కనీసం పదవ తరగతి ఉత్తీర్ణత అవసరం.సంగీత నైపుణ్యం: వాయిద్యాలు లేదా వోకల్ మ్యూజిక్‌లో ప్రావీణ్యం ఉండాలి. ట్రినిటీ లేదా గంధర్వ మహావిద్యాలయ ధ్రువీకరణ కలిగినవారికి ప్రాధాన్యత.

దరఖాస్తు వివరాలు:ఫీజు రూ.100. చెల్లింపు విధానం: ఐఖఎ, కార్డు, నెట్ బ్యాంకింగ్ ద్వారా.ఆన్‌లైన్ దరఖాస్తు లింక్: ్ఛఝజీఇ్టజిర్ఛిడం.ఛిఛ్చీఛి.జీ శారీరక ప్రమాణాలు:పురుషులు: కనీస ఎత్తు 152.5 సెం.మీ., ఛాతీ విస్తరణ 5 సెం.మీ.మహిళలు: కనీస ఎత్తు 152 సెం.మీ.ముఖ్య సూచనలు: అభ్యర్థులు తమ సంగీత నైపుణ్యాన్ని నిరూపించే ధ్రువీకరణ పత్రాలు, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్లు వెంట తీసుకురావాలి. అడ్మిట్ కార్డు తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి. పరీక్షా కేంద్రానికి సమయానికి ముందే చేరుకోవాలి. పూర్తి సమాచారం కోసం అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కలెక్టర్ గౌతం పోట్రూ సూచించారు.

# రజతోత్సవానికి కదలిరండి...

★సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి




పరిగి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు నూతనోత్సాహంతో కదలిరావాలని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పిలుపుని చ్చారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరగబోయే రజతో త్సవ సభ సన్నాహక సమావేశం పరిగి పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో పరిగి నియోజక వర్గ బిఆర్ ఎస్ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతుందన్నారు. మిగతా 2లో

# చలో... వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

- ప్రతి కార్యకర్త తన పాత్ర పోషించాలిని పిలుపునిచ్చారు
- తెలంగాణ పార్టీ అంటే మన పార్టీ... సబితా ఇంద్రారెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 15):ఈనెల 27వ తేదీ వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో జరిగే చలో వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు, సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు రామిడి రామిరెడ్డి పలువురు సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్ లో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు ముఖ్య అతిథిగా పాల్గొని, ఆమె మాట్లాడారు... 27వ తారీఖిన వరంగల్ సభను ప్రతి కార్యకర్త ప్రతి ష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. మిగతా 2లో

# 'భూ భారతి'ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి

**మొదటిపేజీ తరువాయి...** ఈ రికార్డులో పేరు ఉన్న వారికే భూ యాజమాన్య హక్కు పత్రం, పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో వివాద రహిత భూ విధానాలు ఉండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నమని స్పష్టం చేశారు. ఆధార్ తరహాలో భవిష్యత్‌లో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో 'భూధార్' తీసుకురాబోతుందని అన్నారు.
ప్రజా పోరాటాల నుంచి పుట్టుకొచ్చిన రెవెన్యూ చట్టాలు, ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించే దిశగా ఉండాలన్నదే ప్రభుత్వ ధ్యేయం కావున ప్రతి ఒక్క రైతులకు, పౌరులకు ప్రణాళిక రూపంలో వివరించాలన్నారు.
పైలట్ ప్రాజెక్టుగా భూ భారతిని జిల్లాలో చేపట్టడానికి ముందుగా 8 నియోజకర్గాల్లలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత రెవెన్యూ అధికారులపైనే ఉందని, రెవెన్యూ అధికారులను ప్రజలకు చేరువ చేయాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు..
ప్రతి నియోజకవర్గం, రెవెన్యూ డివిజన్ పరిధి, మండలాల పరిధిలో, ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి పూర్తి స్థాయిలో రైతులకు అవగాహన చేయించాలన్నారు. రెవెన్యూ శాఖపైన సృష్టించిన అపోహలను తొలగించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. గ్రామాలు, మండలాల్లో ప్రజా దర్బార్లు, రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించాలి. ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ వివిధ శాఖల అధికారుల సహకారంతో చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడం కోసం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికలో లోపాలుంటే చర్యలు తప్పవు

## - అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

## - ఈ నెల 20 నాటికి లిస్ట్ ఫైనల్ చేయాలి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కొనసాగిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు వేసవిలో త్రాగునీరు సమస్య లేకుండా చూడాలని, రాజీవ్ యువ వికాసం పథకం, ఎల్ఆర్ఎస్, స్టిచ్చింగ్ ఆఫ్ స్కూల్ యూనిఫాంలపై మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్... జిల్లాలోని పలు మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ... ముందుగా ఇందిరమ్మ ఇండ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మే 5 వరకు లబ్దిదారుల ఎంపిక ఫైనల్ చేయాలన్నారు. దీనికోసం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. బుధవారం నాటికి నియెజవర్గం ప్రకారం ఎల్జిబిలిటీ క్రైటీరియా ప్రకారం జాబితా ఫైనల్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలిజిబిల్ క్రైటీరియా ప్రకారం అదనంగా 20 శాతం లబ్దిదారుల డేటాను అధికారుల వద్ద ముందస్తుగా తయారు చేసుకోని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 20 లోపు లిస్ట్ ఫైనల్ చేయాలని తెలిపారు. గెజిటెడ్ అధికారులు స్రూ?కటనీ విధానంలో 21 ఏప్రిల్ నుండి 30 ఏప్రిల్ వరకు ఎంక్వాయిరీ పూర్తిచేయాలని గెజిటెడ్ అధికారులకు ఆధేశించారు. మున్సిపల్ కమిషనర్లు, ఏంపిడిఓలు ఫైనల్ లిస్ట్ ను కలెక్టర్ లాగిన్ లోకి పూష్ చేయాలని, ఆ తరువాత మే 5న జిల్లా ఇంచార్జీ మంత్రికి అందజేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రతి అధికారు ఫీల్డ్‌లోకి వెళ్లి ఎంక్వాయిరీ చేయాలని, 17 నుండి 20 వరకు ఇందిరమ్మ కమిటీల ద్వారా వచ్చిన లిస్ట్‌ని వెరిపై చేసుకోవాలని అన్నారు. బెనిఫిషరీ విషయంలో అవకతవకలు జరుగకుండా చూడాలని అవకతవకలు జరిగినట్లు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

త్రాగు నీరు

సాగునీరు, త్రాగునీరు, విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండాలన్నారు. వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. వేసవికాలంలో త్రాగునీటికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు నీటి లీకేజీలు, పైప్ లైన్ డ్యామేజ్ సమస్యలు తెలిసిన వెంటనే 24 గంటల్లో సమస్యలు పరిష్కిరించే విధంగా ముందుండాలన్నారు. ఎక్కడ సమస్య తలెత్తిన అధికారులపై చర్యలు చేపడుతాన్నారు. హాబిటేషన్ లో నీటి సమస్యలు తలెత్తినట్లయితే ఇప్పటికే ప్రణాళికలు రూపొందించి వాటికి కావాల్సిన బడ్జెట్ ను వెంటనే విడుదల చేసే విధంగా జిల్లా కార్యాలయం నుండి చర్యలు తీసుకోని అందించడం జరుగుతందన్నారు. గ్రామాల్లోని బోర్లు, మిషన్ భగీరథ నీరు, అవసరం రిత్య హైరింగ్ చేసుకునే విధానం ఉన్నట్లయితే వెంటనే పరిష్కారం చూసే దిశగా అధికారులు ముందుకు పోవాలన్నారు. ప్రతి హ్యాబిటేషన్ లో నీటిని వృధా చేయడకుండా సిస్టమెటిక్ గా ప్రతి రోజు ప్రణాళిక తో నివేధిక అందించాలన్నారు.

రాజీవ్ యువ వికాసం

బిసి, యస్ సి, యస్‌టీ, మైనారిటీ వెల్‌ఫ్వేర్ లో వచ్చిన అప్లికేషన్ల గడువు నేటి తో పూర్తయిందన్నారు. యంపిడిఓ, మున్సిపల్ కమిషనర్లు వార్డ్, విలేజ్ వైజ్ గా సార్టౌట్ చేసి, వాటిని 1 నుండి 50, 50 నుండి 100, 100 నుండి 150.... సమకూర్చుకోవాలన్నారు. వెరిఫైయర్ కి సంబంధించి గంట ఓరియంటేషన్ నిర్వహించి, జీవో, అప్లికేషన్లపై అవగాహణ కల్పించాలన్నారు. వీటిని పరిష్కరించడానికి 16 తారీఖు నుండి 17 తారీకు వరకు ఎంక్వాయిరీ స్టార్ట్ చేయాలన్నారు. ఈ నెల చివరి వరకు వెరిఫికేషన్ పూర్తి కావాలని, డెడ్‌లైన్ ఏప్పిల్ 30 తారీఖు అని అన్నారు.

స్టిచ్చింగ్ ఆఫ్ స్కూల్ యూనిఫాం

ప్రభుత్వ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు ప్రాపర్ గా యూనిఫాం అందించేందుకు యం.ఇఓలు, హెడ్ మాస్టర్లు, ఏవియంలు శ్రద్ధగా పనిచేయాలన్నారు. గత సంవంత్సరం యూనిఫాం కుట్టు విధానంలో వచ్చిన సమస్యలపైన మరల రాకుండా ప్రతి విద్యార్థిని, విద్యార్థికి సైజ్ తీసుకోని కుట్టించాలన్నారు. అప్పుడే వారికి మెరుగైన దుస్తులను అందించిన వారవౌతామన్నారు. కొలతల విషయంలో ఎలాంటి అశ్రద్ద వహించిన సహించేదే లేదని తెలిపారు. యూనిఫాం లో క్వాలిటీ, కాంటిటీ విధానం తప్పకుండా పరిశీలించాలన్నారు. విటిపై ప్రత్యేక శ్రద్ధ తో పాటు యూనిఫాం అందించే టార్గెట్ ను కూడా సమయంలో రీచ్ అవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డీఓ శ్రీలత, పిడిహౌసింగ్ నాయక్, సిపిఓ సౌమ్య, మిషన్ భగీరథ అధికారులు, విద్యూత్ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, యంపిడిఓలు, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో సంతోషకరం

## యువకుడు కార్తీక్‌ను అభినందించిన విష్ణువర్ధన్ రెడ్డి



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 15) : ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో సంతోషకరం అని పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామానికి చెందిన కనకమామిడి కార్తీక్ తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు మానవత దృక్పథాన్ని కలిగి ఉండాలని అన్నారు. వేసవికాలంలో మండే ఎండలకు దాహం వేసినప్పుడు దాహార్తి తీర్చుకునేలా చలివేంద్రాలు ఉపయోగపడుతాయని అన్నారు. చిన్నతనంలో యువకుడు కార్తీక్ ప్రజలకు సేవ చేయాలనే తపన కలిగిన వ్యక్తి అని తెలిపారు. కార్తీక్‌ను శాలువతో సన్మానించారు. చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గోన్నారు.

# చలో... వరంగల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**మొదటిపేజీ తరువాయి...**
మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సభ అంటేనే తెలంగాణ ప్రజలు ఉరకలేస్తారన్నారు. ఏడాదిన్నరకి కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజలకు నమ్మకం పోయిందని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మొత్తం నుండి కార్యకర్తలు భారీగా తరలి వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సబితా రెడ్డి తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ విజయానికి బలమైన అండగా నిలవాలని కోరారు. వరంగల్ సభ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి శక్తిని చాటాలని ఆమె ఆకాంక్షించారు. పలువురు అధ్యక్షులు వచ్చిన కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని విధాలుగా ఏర్పాటు చేసుకోవాలని జాగ్రత్తలు, సూచనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా రజోత్సవం సభను విజయవంతం చేయాలని కోరారు. పలువురు నాయకుల సూచనలతో బిఎంసి అధ్యక్షుడు మాట్లాడుతూ.. జై తెలంగాణ జైజై కేసీఆర్ నినాదాలతో వరంగల్ సభలో మార్మోగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బడంగ్ పేట్ కార్పొరేషన్ నుండి అధిక సంఖ్యలో పాల్గొంటామని చెప్పారు. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ నేతలు, కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు, ఎంఎంసీ మాజీ డిప్యూటీ మేయర్, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, అభిమానులు యువకులు కార్యకర్తలు పెద్ద ఎత్తునమహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవానికి కదలిరండి...



**మొదటిపేజీ తరువాయి...** పదేళ్ల పాలనలో అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఆ రోజు గ్రామగ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించుకొని వరంగల్ బయల్దేరాలని సూచించారు. అనంతరం సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, దోమ మండల మాజీ జడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి, మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మీర్ మహిమూద్ అలీ, పిఏసీఎస్ ఛైర్మెన్ కొప్పుల శ్యామ్ సుందర్ రెడ్డి, వైస్ చైర్మన్ శివన్నోళ్ల భాస్కర్, మాజీ మార్కేట్ చైర్మన్ సురేందర్, నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, దోమ మాజీ సర్పంచ్ రాజి రెడ్డి, పరిగి నియోజకవర్గ మాజీ ఎంపీపీలు , మాజీ జడ్పీటీసీలు , మాజీ మార్కేట్ కమిటి చైర్మన్ లు, పి ఏ సిఎస్ చైర్మన్ లు , వైస్ చైర్మన్ లు , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు , పరిగి నియోజకవర్గ అన్ని మండలాల అధ్యక్షులు ,మాజీ కౌన్సిలర్లు , మాజీ సర్పంచులు వివిధ గ్రామాల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో ఎద్దు మృతి



కొందుర్గు, మేజర్ న్యూస్( ఏప్రిల్ 15) : పిడుగుపాటుతో ఎద్దు మృతి చెందిన ఘటన కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన రైతు బుయ్యని లాలయ్య తన పొలంలో ఉరుముల మెరుపులతో కురిసిన వర్షానికి కాడెద్దు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పిడుగుపాటుకు మృతి చెందిన ఎద్దు విలువ 80 వేలు ఉంటుందని పేర్కొన్నారు. రైతు లాలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు, గ్రామస్తులు తెలిపారు.

## బాటసారుల దాహార్తిని తీర్చేది చలివేంద్రాలే - ఘట్‌కేసర్ సహకారం సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి





ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15) : వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి ఎక్కడికక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా యువజన సంఘాలు, పలు సంస్థలు కృషిచేయాలని ఘట్‌కేసర్ సహకారం సంఘం మాజీ డైరెక్టర్ బోయపల్లి సత్తిరెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద కీర్తి శేషులు బోయపల్లి నర్సమ్మ సత్తిరెడ్డి జ్ఞాపకార్థం బోయపల్లి మల్లారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోదరుడు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరగడంతో వాహణదారులకు, ప్రయాణికులకు, పాదచారులకు దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఎంతో దోహద పడుతుందని అన్నారు. వాహణదారులు రాకపోకలు సాగించే రద్ది ప్రదేశం కావడంతో ప్రతి ఏడాది చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు జితేందర్ నాయక్, కె.ఎం.రెడ్డి, కృష్ణ మూర్తి పంతులు, అల్వాల సంతోష్ గౌడ్, నల్లవెల్లి మురళి ముదిరాజ్, శ్రీధర్ గౌడ్, పాషం లక్ష్మణ్ యాదవ్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, సంతోష్ నాయక్, తిలక్ నాయక్, బోయపల్లి ప్రణీత్ రెడ్డి, బోయపల్లి వర్షిత్ రెడ్డి, వేణుమాధవ్, ఆటో యూనియన్ నాయకులు, బాటసారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలి

### ఈ నెల 18న బిల్లుకు నిరసనగా ర్యాలీ



కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదించిన వక్ఫ్ ఎమెండ్‌మెంట్ బిల్లును రద్దు చేయాలని జామే మస్జీద్ కమిటీ అధ్యక్షుడు అఫ్రోజ్, మక్కా మస్జీద్ ఇమామ్ అబ్దుల్ కరీం, మైనారిటీ నాయకులు ఎస్.బీ.గుల్షన్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ఇందుకు నిరసనగా ఈ నెల 18న స్థానిక వినాయక చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు జామే మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఫేరోజ్‌ఖాన్, ఎండీ.సర్తజ్‌హుసేన్, షేక్ రుమాన్, ఎండీ.అజహర్, ఎండీ.అమీర్ హుసేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా గ్రామలలో ఇళ్ళ నిర్మాణం చేపట్టరాదు : ఎంపీవో యాదయ్య





యాలాల మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): మండలం పరిధిలోని బెన్నూర్ గ్రామంలో ఇంటి నిర్మాణం ప్రారంభించే ముందు గ్రామ పంచాయతీల్లో అనుమతులు ముందుగానే తీసుకోవాలి పంచాయతీలో రికార్డులను పరిశీలించిన ఎంపీవో యాదయ్య ప్రతి గ్రామంలో అనుమతి లేకుండా గృహ నిర్మానాలు చేపడుతున్న యజమానులు పంచాయతీ ద్వారా తప్పకుండ అనుమతి పొంది నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామంలో శానిటేషన్ పనులు చేపట్టి ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ప్రభాలాకుండ చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. అదేవిదంగా గ్రామంలో పలికి వెళ్లే రోడ్డు మీద ప్రమాధాకరంగా ఉన్న రాళ్లు,కంకర బొడ్డేలు,ఇసుక బొడ్డులు తొలగించవలసినదిగా సంబంధిత ఇంటి యజమానులకు రేణుక, పంచాయతీ కార్యదర్శి సూచించారు.

## రాజకీయ నేతలతో తహసీల్దార్ సమావేశం




కొడంగల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): అర్హులైన 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా సవరణ, మార్పులు, చేర్పులు, చనిపోయిన వారి పేర్ల తొలగింపుపై అవగాహన కల్పించాలని కోరారు. అదే విధంగా పోలింగ్ బూత్‌ల వారీగా బీఎల్‌ఏలను నియమించుకోవాలని సూచించారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, సిబ్బంది గోపాల్, రాజకీయ పార్టీల నాయకులు ఇందనూర్ బషీర్, ఆసిఫ్‌ఖాన్, కృష్ణయాదవ్, నవాజ్, అర్షద్ అలీ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి ద్వారా పేదలకు వరం



బంట్వారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): మండల పరిధిలోని రొంపల్లి గ్రామానికి చెందిన ధ్యానగారి అనంతరెడ్డి కి సీఎం సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం మూడు లక్షల రూపాయల చెక్కును తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు రొంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కోట సంధ్యారాణి భర్త కోట సంగమేశ్వర్ కార్తీక్ జోషి పంతులు, కురువ బకప్ప, అందరూ కలిసి వారికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... మాలాంటి పేదవారికి ఇది గొప్ప వరమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఈ సీఎం సహాయనిధి అందించడంలో మా గ్రామ నాయకుల చొరువు కూడా చాలా ఉంది కనుక వారికి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేశారు.

## స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని డాక్యుమెంట్ రైటర్ల నిరసన



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఏప్రిల్, 15): స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని ఘట్‌కేసర్‌లో డాక్యుమెంట్ రైటర్లు మంగళవారం టిడిడబ్ల్యూఎఫ్ పిలుపు మేరకు దుకాణాలను మూసి సబ్‌రిజిస్టర్ కార్యాలయం ముందు ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసి, సబ్‌రిజిస్టర్ అనిల్‌కు వినతి పత్రం అందజేశారు. స్లాట్ బుకింగ్ విధానంతో వినియోగదారులతో పాటుగా దస్తావేజు లేఖనం చేసే తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాత పద్దతినే కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్లు నరేష్, రాజేష్, శ్రీకాంత్, సుధాకర్, లక్ష్మణ్‌చారి, కృషకుమార్, మహేష్, అనిల్, నరేష్, యూనిస్, సునీల్, మహేష్, శివారెడ్డి, శ్రవణ్, వేముల అనిల్ కుమార్ ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన బిజెపి నాయకులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దిశా అడ్వైజరి జిల్లా కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్, టెలికం బోర్డు అడ్వైజర్ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల వైద్యాధికారి కిరణ్ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు పెరుమళ్ళ వెంకటేష్, గిరిజన మోర్చా అధ్యక్షులు కాట్రావత్ మహేష్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చలివేంద్రం మహేష్, నాయకులు శ్రీశైలం, ఆంజనేయులు, రాజు, హరికృష్ణ, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శామీర్ పేటలో వ్యక్తి అదృశ్యం - రెండు నెలల తరువాత వెలుగులోకి వచ్చిన సంఘటన



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్,15):శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ముద్దంగుల లక్ష్మీనారాయణ (46) ఈ ఏడాది ఫిబ్రవరి 14న తన ఇంటి నుండి బయటకు వెళ్లిన తరువాత తిరిగి రాలేదు.కుటుంబ సభ్యులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద గాలించి చూడగా ఎలాంటి ఆచూకీ లభించలేదు. దీంతో వారు శామీర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అదృశ్యమైన సమయంలో లక్ష్మీనారాయణ ఐదు అడుగుల ఎత్తు, నల్ల రంగు పాయింటు, బ్లూ రంగు షర్ట్ ధరించి ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన ఆచూకీ తెలిసినవారు 9014262736 లేదా 9985352098 నంబర్లకు సంప్రదించాలని పోలీసులు కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు శామీర్ పేట పోలీసులు వెల్లడించారు.

**CHANGE OF NAME**

**No 16131265H, NK (L) DANDU ANJILAIAH,** presently residing village at Bomreddy pally,post office Bandelkacherla,Taluk parigi, District Vikarabad, Telangana - 501502, have changed the name of my mother from DASTAMMA to DANDU DASTAMMA and Father name from CHANDRAIAH to DANDU CHANDRAIAH before Notary District court on Udhampur 16-04-2025

# సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చుతాం

▶▶ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ▶▶ ఎస్సీ వర్గీకరణ చేసి అమలు చేసిన ఘనతే సీఎం రేవంత్ కే దక్కుతుంది ▶▶ కందుకూరులో జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో కేఎల్ఆర్





కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 15): కాంగ్రెస్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రథమ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పారీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మంగళరం జై బాపు, జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కందుకూరు మండల కేంద్రంలో ఇంటింటికి కరపత్రాలు పంచి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 200 యూనీట్ల ఉచిత విద్యుత్, రైతు ఋణ మాఫీ, ఐదు వందలు గ్యాస్ సిలిండర్ సహ కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. గత ప్రభుత్వంలో 10 ఏళ్లలో రేషన్ కార్డులు, ఇళ్ల కోసం ప్రజలు ఎదురు చూశారని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగం ప్రకారమే రిజర్వేన్లు వచ్చి సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, జడ్పీటీసీలుగా ప్రజాప్రతినిధులుగా బడుగు, బలహీన వర్గాల వారు ఎన్నిక కావడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియ జేయాలని మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కేంద్ర సర్కార్ చేస్తున్న తిప్పి కొట్టాలని కి చ్చెన్న పిలుపునిచ్చారు. సమసమాజ నిర్మాణం జరిగినప్పుడే బీద,ధనిక, కుల మత వర్ణ వివక్షేడా పోతుందన్నారు. కులగణన చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత చేసి సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ సామాజిక న్యాయం చేసిందని కెచ్చెన్న అన్నారు. బాపూజీ, అంబేద్కర్, రాజ్యాంగం గురించి ప్రజలందరికి తెలియచేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమీటీ చైర్మన్ కృష్ణ నాయక్, డైరెక్టర్లు విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రశాంత్, యుగేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, మండల కోఆర్డీనేటర్ ఎండి అజ్జల్‌బేగ్,రంగారెడ్డి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి బొక్క భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, మూల హన్మంత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాణ ప్రతాప్‌రెడ్డి,సులేమాన్, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సయ్యద్ అజీజ్, వినోద్ చారీ, రాకేష్ గౌడ్, సాయిలు, సత్యనారాయణరెడ్డి, నర్సింహ చారీ, శ్రీకాంత్‌రెడ్డి,జె. కృష్ణయ్య, జగన్ ,కత్తుల వెంకటేష్, గాదే కుమార్, యాదయ్య, ప్రశాంతి పాండురంగారెడ్డి, బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్ గౌడ్, ఏకుల మహేందర్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ దరిపల్లి రామయ్య సేవలు చిరస్మరనీయం

▶▶ బృహ స్పతి టెక్నాలజీస్ ఎండి రాజశేఖర్ పాపోలు ▶▶ బారీ ఎత్తున మొక్కలు నాటిన ఉద్యోగులు





షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): ప్రతి పౌరుడు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాద్యత తీసుకోవడం ద్వారా ప్రపంచంలో మానవాళి మనుగడకు ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రతి ఒక్కరు బాద్యతగా మొక్కలను నాటాలని బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్ రాజశేఖర్ పాపోలు పిలుపునిచ్చారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో ప్రముఖ ఏఐ ఆధారిత సర్వైలైన్స్, ఈ-సెక్యూరిటీ సిస్టమ్ సంస్థ, బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ ఆద్వర్యంలో వనజీవి పద్మశ్రీ దరిపల్లి రామయ్య జ్ఞాపకార్ధంగా బృహస్పతి టెక్నాలజీస్ లిమిటెడ్ ఉద్యోగులు వంద మంది మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మొక్కలు నాటడంలో స్థానిక రైతులను ప్రోత్సహిస్తూ 6 వందల మొక్కలు నాటిన ఉద్యోగులు పర్యావరణంలో పచ్చదనం ఆవశ్యకతపై అందరికీ అవగాహన కల్పించారు. అనంతరం బృహస్పతి టెక్నాలజీస్ ఎండి రాజశేఖర్ రాపోలు మాట్లాడుతూ పద్మశ్రీ దరిపల్లి రామయ్య సేవలే ప్రేరణగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ మొక్కలు నాటడం ద్వారా ఆయన ఆత్మకు శాంతి చూకూరుతుందని బావిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కంపినీ ఉద్యోగుల్లో పర్యావరణం, మొక్కల ఆవశ్యకత పట్ల ప్రేమను పెంచిన వారవుతామన్నారు. సామాజిక బాద్యతగా పర్యావర ణంపై అవగాహన కల్పిస్తూ మంచి కార్యక్రమం చేపట్టిన బృహస్పతి టెక్నాలజీస్ సంస్థను స్థానికులు అభినందనలతో ముంచెత్తారు.

# రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యాలు తప్పవు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : రోడ్లను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారి అమరేందర్‌రెడ్డి అన్నారు. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బీజాపూర్ రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణదారులు రోడ్డు పక్కన బోర్డులు ఏర్పాటు చేయడంతో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈనేపథ్యంలో బోర్డులతో పాటు దుకాణాల ముందు ఏర్పాటు చేసిన రేకుల షెడ్లను తొలగించాలని పలుమార్లు నోటిసులు ఇచ్చిన స్పందించకపోవడంతో మున్సిపల్ అధికారులు మంగళవారం జేసీబీలు తెప్పించి వాటిని తొలగించారు. దుకాణాల ముందు చిరువ్యాపారులకు అద్దెకు ఇచ్చి ఇబ్బందులు కలిగించొద్దని వ్యాపారులకు సూచించారు. బస్టాండ్ నుంచి గ్రామానికి వెళ్లేదారిలో ఉన్న బోర్డులను సైతం తొలగించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటేశం, మున్సిపల్ అధికారులు రమేష్, చంద్రకాంత్, విజయేందర్ తదితరులు ఉన్నారు.



## పద్మశ్రీ మంద కృష్ణను సత్కరించిన చేగూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి స్థాపించి దశాబ్దాల కాలంగా సాగించిన ఉధ్యమాలతో ఎస్సీ వర్గీకరణ సాధించిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను నందిగామ మండలం చేగూర్ సింగిల్‌విండో మాజీ చైర్మన్ మామిళ్ళ విఠల్ ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా స్థానిక నాయకులతో కలిసి మందకృష్ణ మాదిగను కలిసి శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సత్తా చాటుదాం



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః బిఆర్ఎస్ పార్టీ 24 సంవత్సరాలు పూర్తి చేసుకొని 25సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సంబురాల దినోత్సవం ఓరుగళ్లులో భారీగా జరుగుతున్న సందర్భంగా స్థానిక రాజేంద్రనగర్ బిఆర్ ఎస్ యువ నాయకులు కార్తీక్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కలిసి ఏప్రిల్ 27వ తేదిని నెక్నాంపూర్, పుప్పాలగూడ తదితర కాలనీలో పెద్ద ఎత్తున పార్టీ జెండా కార్యక్రమం జరుపుకొని సభకు వెళ్లాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు విత్తన డీలర్లు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి – ఏడిఏ శోభారాణి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ఎరువులు, విత్తన, క్రిమిసంహారక డీలర్లు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆమనగల్లు ఏడిఏ శోభారాణి సూచించారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలోని రైతు వేదిక లో డివిజన్ పరిధిలోని ఎరువులు, విత్తన, క్రిమిసంహారక డీలర్ ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారికి వచ్చే సీజన్ లో పాటించాల్సిన నియమ నిబంధనలు, స్టాక్ రిజిస్టర్ నిర్వహణ పై అవగాహన కల్పించారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఏవో లు శ్రీనివాస్ గౌడ్, అరుణకుమారి, రేణుక చక్రవర్తి, శ్రీలత, ఏఈ ఓ లు, డివిజన్ పరిధిలోని డీలర్లు పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న కాల్వ రమేష్.....




మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే దళిత రత్న అవార్డుల ప్రదాన ఉత్సవంలో భాగంగా రవీంద్ర భారతీలో మణికొండ మున్సిల్‌లోని శివాజీనగర్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కాల్వ రమేష్‌కి దళిత రత్న అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి రోజుల సంరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వాలి...

★పోషక ఆహారం- పరిశుభ్రతపై అవగాహన

★పెద్దేముల్ మండల సూపర్‌వైజర్ సునిత





పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15 ): స్త్రీ గర్భం దాల్చిన దగ్గర నుండి బిడ్డను ప్రసవించిన రెండు సంవత్సరాల వరకు తల్లి బిడ్డలకు కావలసిన సంవరక్షణ అందిచాలని పెద్దేముల్ మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునిత అన్నారు.మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని 3వ అంగన్‌వాడీ కేంద్రంలో 29 గ్రామాల అంగన్‌వాడీ టీచర్‌లకు పోషక పక్వాడా కార్యక్రమంలో భాగంగా పోషక ఆహారం- పరి శుభ్రతపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా మండల సుప్రవైజర్ సునిత మాట్లాడుతూ చిన్న వయస్సులోనే బిడ్డ మెదడు ఎదుగుదల చాల వేగంగా ఉంటుంనందున బిడ్డలపై ప్రత్యేక దృష్టి పెట్టవలసి ఉందన్నారు. 14నుండి 18 ఏళ్ల లోపు కిషోర బాలలకు , గర్భీణీలు, బాలంతలకు మంచి ఆహర పోషనాలు ఉండే భోజనం అందచేయాలన్నారు. ముఖ్యంగా చిరుదాన్యాలు ,ఆకు కూరలు , పాలు, పండ్లు, గుడ్లు ఇవ్వాలని సూచించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంకు వచ్చిన బాలింతలకు, గర్భీణీలకు చిరు దాన్యాల పిండి వంటలు వండించచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దేముల్ అంగన్‌వాడీ టీచర్‌లు విజయలక్ష్మి, లక్ష్మి , రేణుకతో పాటు పలు గ్రామాల అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గోన్నారు.

# తుంకులగడ్డలో ఇండ్ల నిర్మాణ పనులు అడ్డుకుంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

★సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య



పరిగి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ఃపేదల ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకోకూడదని, నిర్మించుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు, విద్యుత్, త్రాగు నీటి సరఫరా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం పరిగి సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తుంకుల గడ్డ నుండి పరిగిలోని తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కళాకారులతో వాయిద్యాలు వాయించుకుంటూ, లోడ్డులతో కొట్టుకుంటూ ప్రదర్శనగా వచ్చి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ.... కటిక పేదరికం అనుభవిస్తున్న పేదలు తమ గూడు కోసం గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాలలో ఇండ్లు నిర్మించుకుంటుంటే అధికారులు అడ్డుకోవడం సరికాదని అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలో వందలకొద్దీ అక్రమ నిర్మాణాలు, అక్రమ వెంచర్లు ఏర్పాటు చేస్తున్న అధికారులు కనీసం అటువైపు చూడకపోవడం దుర్మార్గమని అన్నారు. కానీ నిరుపేదలు నిర్మించుకుంటున్న ఇండ్ల వద్దకు వచ్చి వారిని బెదిరించి,తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా పాలనలో అధికారులు పేదలను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అందుకొరకు వీరిపై స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు ఆలోచించి పేదల జోలికి వెళ్లకూడదని అధికారులను ఆదేశించాలని కోరారు. ఇప్పటికైనా అధికారుల తీరు మారకపోతే కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. వెంటనే నిరుపేదలకు ఇంటి నెంబర్లు, తాగు నీటి సదుపాయం,విద్యుత్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఇండ్ల స్థలాలు ఉన్నవారికి 5 లక్షలు, ఎస్సీ,ఎస్టీలకు 6 లక్షలు రూపాయలు ఇండ్లు నిర్మించుకునేందుకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు హబీబ్, సత్యయా,రఘురాం,శేఖర్, గఫార్, శ్రీరామ్,షఫీ, చంద్రమౌళి,కోటి, నర్సింలు, కళాకారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం....

★కుల్కచర్ల మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ఃరైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కుల్కచర్ల మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్ తో రైతులను దగా చేసిందన్నారు. వారసత్వంగా చేసుకు వస్తున్న భూములకు కూడా పట్ట పాసుబుక్కులు ఇవ్వలేని దుర్భరమైన పార్టీ బిఆర్ఎస్ అని మండిపడ్డారు. రైతు రాజుగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నూతన వరబడులతో భూభారతిని ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. ఈ భూభారతిలో రైతులకు సులభమైన రీతిలో తమ సమస్యలను దరఖాస్తు ద్వారా తెలియపరిచేందుకు అవకాశం కల్పించాలని అన్నారు. అంతేకాకుండా ఏ ప్రభుత్వం చేయలేని ఎస్సీ వర్గీకరణ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం నర లోపల చేసి చూపించిందని చెప్పారు.

# మహిళా సంఘం ఎన్నికలు ప్రశాంతం



కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15): ఓటింగ్ విధానం ద్వారా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షా, కార్యదర్శి, కోశాధికారి ల ను ఎన్నుకోవడం జరిగిందని ఏపీఎం శివయ్య తెలిపారు. మంగళవారం కోటపల్లి మహిళా సమాఖ్య సంఘం కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల మహిళ సంఘం అధ్యక్షుల తో మహిళ మహాసభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా డిపిఎం వీరయ్య సమక్షంలో నిర్వహించిన ఎన్నికలలో ముగ్గురు మహిళలు పోటీ చేశారు. ముగ్గురు మహిళలు తమ విజయం కోసం పెసరత్తు చేసుకోగా... తమ బలబలాలను పడుతూ ఓటింగ్ను సాధించుకున్నారు. ముగ్గురు మహిళలు సాధించుకున్న ఓట్ల అనుగుణంగా 12 మంది ఈసీ సభ్యుల ద్వారా మొదటి స్థానంలో అత్యధిక ఓట్లను సాధించిన వసంత (రామపూర్ ) ను అధ్యక్షురాలిగా ఎన్నుకోగా, కార్యదర్శిగా దేవమ్మ ( కరీంపూర్), కోశాధికారిగా వెంకటమ్మ (కంకణాలపల్లి) ని విజేతలుగా నియమించచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీలు భీమ్లా నాయక్, గణేష్, హనుమంత్ రెడ్డి, అంబుజ, అధ్యక్షులు కార్యదర్శులు మహిళా సంఘం సభ్యులు ఉన్నారు.

# కుల్కచర్ల మండల వాసికి అరుదైన గౌరవం...

★దళితరత్న అవార్డు పొందిన గుండుమల్ల నర్సింలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ఃకుల్కచర్ల మండల పరిధిలోని తీర్మలాపూర్ గ్రామానికి చెందిన గుండుమల్ల నర్సింలు కు జాతీయ దళిత రత్న అవార్డు పొందారు. అంబేద్కర్ భావజాలాలను గడపగడపకు తెలియపరుస్తూ అంబేద్కర్ చూపిన బాటలోని నడుస్తూ అంబేద్కర్ భావజాలాలను నేటి యువతకు పరిచయం చేస్తూ అట్టడుగు వర్గాలకు ఆయన చేసిన సేవలను గుర్తించి హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలలో భాగంగా దళితుల్లో అట్టడుగు వర్గాలకు అందించిన సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గుండుమల్ల నర్సింలు మాట్లాడుతూ... అంబేద్కర్ చేసిన సేవలను గడపగడపకు తెలియపరుస్తూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తున్న నాకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. దీంతో మరింత దృఢ సంకల్పంతో అంబేద్కర్ యొక్క బాబాజాలాలను విస్తరింప చేసేందుకు తను వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# భూమోళ్ల కృష్ణయ్య అరుదైన గౌరవం....

★దళితరత్న అవార్డు పొందిన భూమోళ్ల కృష్ణయ్య



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్ 15)ఃవికారాబాద్‌కు చెందిన బూమోళ్ల కృష్ణయ్యకు అరుదైన గౌరవం దక్కింది.రాష్ట్ర ప్రభుత్వం భూమోళ్ల కృష్ణయ్యకు దళితరత్న అవార్డును అందజేసింది.సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లోనీ రవీంద్ర భారతిలో జరిగిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దళితుల సమస్యలపై పోరాటం చేసిన, దళితుల అభివృద్ధి కోసం పనిచేసిన, కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా, పనిచేసిన దళిత నాయకులకు, ఎన్నిక చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దళిత రత్న అవార్డులను ప్రధానం చేస్తుంది.అందులో భాగంగానే వికారాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ దళిత నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భూమోల్ల కృష్ణయ్యను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక చేయడం జరిగింది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ,వర్కింగ్ చైర్మన్ చెరుకు రాంచందర్ మాదిగ, కృపాకర్ మాదిగ, రాజలింగం మాదిగ, మేడి పాపయ్య మాదిగ చేతుల మీదుగా బి.కృష్ణయ్యకు దళిత రత్న అవార్డుని అందజేశారు.ఈ సందర్భంగా బి.కృష్ణయ్య మాట్లాడుతూ..అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల సమస్యలపై, పోరాటం చేస్తానని తెలిపారు.నాకు దళిత రత్న అవార్డు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి దామోదర రాజనర్సింహకు, రాష్ట్ర దళిత నాయకులకు, వికారాబాద్ కు చెందిన రాజలింగంలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యం

ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని అర్హులందరికీ చేరవేర్చాలి : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంపొందిస్తు, కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరిస్తూ, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ తండా, పెద్ద తండా, పెద్దూర్ పడకల్ , లింగరావుపల్లి, గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంహిదాన్ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆవిష్కరించి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేడ్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను, దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను, సన్న బియ్యం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, గ్యాస్ పై సబ్సిడీ, సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలను ప్రజలకు దశలవారీగా ఒక్కొక్కటి హామీలు నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేస్తూ బాధ్యతగా పనిచేయాలని కార్యకర్తలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం పడకల్ గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే సన్ ఫ్లవర్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. వ్యవసాయ శాఖ నుండి సబ్సిడీపై మంజూరైన రోటవేటర్ ప్రొసిడింగ్ కాపీలను చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులు కొమిరెడ్డి సోని, తడిసిన భాగ్యమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, ఏఎంసి చైర్మెన్ గీతా నర్సింహ్మా, పీఏసిఎస్ చైర్మెన్ గట్ల కేశవరెడ్డి, జంగారెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు అజీమ్, అంజయ్యగుప్త, వెంకట్‌రెడ్డి, సేవాధళ్ రాష్ట్ర కార్యదర్శి కాన్గుల ధశరథం, మొహన్‌రెడ్డి, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, హరిమోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్‌యాదవ్, చెన్నకేశవులు, యాదయ్య, పాండురంగారెడ్డి, అజీజ్, యాదయ్య, రవిందర్, నరేష్, ఆరీప్, డేవిడ్, బోళ్ళ యాదగిరి, జగ్గారెడ్డి, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై భాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 15):మంగళవారం నాడు మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ కమాన్ నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన కార్యక్రమంలో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. భారతదేశపు స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణంలో చేసిన విశేష కృషి, మన రాజ్యాంగం అందించిన సమానత్వం న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జై బాపు.. జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహాత్మా గాంధీ శాంతి సందేశం అంబేద్కర్ గారి సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం రాజ్యాంగంలోని విలువలను ప్రజలకు చేరవేయడం కాంగ్రెస్ పార్టీ నాయకుల లక్ష్యంగా భావించాలని అన్నారు. జై బాపూ.. జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వతంత్ర సమరయోధులను అవమానిస్తున్నాయని ఎలాంటి పరిస్థితుల్లో మనందరం ఐక్యంగా నిలిచి ఈ ఉద్యమంలో పాలుపంచుకోవాలి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి అని కోరారు. ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని మన రాజ్యాంగాన్ని మన విలువలను రక్షించేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేరిణి నాట్య ఉచిత శిక్షణను వినియోగించుకోవాలి : రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహనను పెంపొందిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం పేరిణి నాట్య ఉచిత శిక్షణ పోస్టర్‌ను ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ భాష, సంస్కృతి శాఖ, శ్రీ మణిద్వీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో పేరిణి నాట్యం 40 రోజుల నాట్య శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ మేరకు హైదర్‌షాకోట్ జెడ్పీహెచ్ఎస్, ఎస్ఎంఎస్ఎం జెడ్పీహెచ్ఎస్ తోల్‌కట్టా, కాళిమందిర్ ప్రాథమిక పాఠశాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలని తెలిపారు.



# ఆయిల్ పామ్ రాయితిలను సద్వినియోగం చేసుకోవాలి : డైరెక్టర్ డాక్టర్ పొన్ను స్వామి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15): ప్రభుత్వం ఆయిల్ పామ్‌కు ఇచ్చె రాయితిలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డైరక్టరేట్ ఆఫ్ ఆయిల్ రిసేర్చ్ డైరెక్టర్ డాక్టర్ పొన్ను స్వామి,తెలంగాణ రాష్ట్ర ఉద్యాన శాఖ జాయింట్ డైరెక్టర్ సరోజినిలు తెలిపారు. మంగళవారం మండలంలోని మాన్సాన్ పల్లి ,ఘట్టుపల్లి గ్రామాల్లో కేంద్రం బృందం ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఏ పంటకు లేని విధంగా ఆయిల్ పామ్ పంటకు చట్టం కలిగి ఉందని ,రైతులు మార్కెటింగ్ గురించి దిగులు చెందిల్సిన అవసరం లేదని అన్నారు. రంగారెడ్డి జిల్లాకి వాల్యు ఆయిల్ అనే కంపెనీ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. పంటలు వేసిన నాలుగు సంవత్సరాల తర్వాత ప్రభుత్వం నిర్ణయించిన ధరకి కంపెనీ 10-15కెఎమ్ లకు ఒక కోనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతుల నుండి పంట కొనుగోలు చేస్తారని అన్నారు. ఆయిల్ పామ్ పంట వెసుకోవాలి అనుకునే రైతుల నుండి ఈ నెల 30 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్వాన వన అధికారి సురేష్,ఏడిహెచ్ కిషన్ రావు, డివిజన్ ఉద్వాన అధికారి సౌమ్య, అశ్వారావు పేట సైంటిస్ట్ విజయకృష్ణ,వాల్యు ఆయిల్ వైస్ ఛైర్మన్ రామ్‌మోహన్ ఏరియా మేనేజర్ ప్రమోద్ ,ఫిల్డ్ ఆఫిసర్ మల్లేష్,రైతులు హనుమంత్‌రెడ్డి,సామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని సమర్ధవంతంగా సాదించాలి

- ఆయిల్ పామ్ సాగుతో ఆర్ధికాబివృద్ధి
- ఆయిల్‌ఫామ్ పంటను సందర్శించిన జాతీయబృందం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): ఆయిల్‌ఫామ్ సాగులో ముందుగా నిర్ధారించుకున్న లక్ష్యాన్ని సమర్ధవంతంగా సాదించే దిశగా పనులు చేపట్టాలని జాతీయ ఆయిల్‌ఫామ్ పర్యవేక్షణ బృందం రైతులకు సూచించింది. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని వెలిజర్ల గ్రామంలో గల నర్సింహ్మారెడ్డికి చెందిన ఆయిల్‌ఫామ్ ను జాతీయ ఆయిల్‌ఫామ్ పర్యవేక్షణ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ సాగు ద్వారా రైతులు ఆర్ధికంగా ఎదిగే అవకాశాలున్నాయి అన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ఆసక్తి చూపుతున్నారని, కొత్తగా ఆయిల్‌ఫామ్ సాగు చేయాలనుకునే వారు ఏప్రిల్ మాసం చివరి వరకు ఉద్యానవన శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆయిల్ సీడ్స్ అభివృద్ధి డైరక్టరేట్ డైరక్టర్ డాక్టర్ కె.పొన్నుస్వామి, శాస్త్రవేత్త హెచ్‌ఆర్ఎస్ హెడ్ డాక్టర్ విజయకృష్ణ, ఉద్యానవనన శాఖ అదనపు డైరక్టర్ డాక్టర్ సరోజిని, వాల్యూ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ రామ్మోహన్ రావు, ఉద్యానవన శాఖ అదికారి హిమబిందు ఫామ్ ఆయిల్ విబాగం అదికారి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి: ఘనాటే రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి భగవంతుని ఆశీస్సులు పొందాలని సామాజిక సంఘ సేవకులు ఘనాటి రాజు అన్నారు. శ్రీరామ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, భగవంతుని ఆశీస్సులు పొందారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పంతులు శంకర్ ఉన్నారు.



# దొంగ తనంకు గురైన 13 ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీస్‌లు

★ సిఈ ఐ ఆర్ ద్వారా ఐడెంటీ పై..బాధితులకు ఫోన్లు ఇచ్చిన డి ఎస్ పి, బాల కృష్ణ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః తాండూరు ప్రాంతలో దొంగ తనం కు గురైన పలువురి ఫోన్ల ను తాండూరు టౌన్ పోలీస్ లు ఎట్టకేలకు రికవరీ చేసి బాధితులకు అప్పగించారు చోరీ కి గురైన ఫోన్ల ను సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి రికవరీ చేశారు ఈ మేరకు మంగళవారం నాడు తాండూరు డి ఎస్ పి, కార్యాలయకు బాధితులను పిలిపించి టౌన్ సీఐ సంతోష్ కుమార్ తో కలిసి డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి వారి వారి కి ఫోన్లు ఇచ్చారు చోరికి గురైన ఫోన్ల ను సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి రికవరీ చేస్తున్నట్లు డి ఎస్ పి, సీఐ లు పేర్కొన్నారు గత ఏడాది 238మొబైల్ ఫోన్లు చోరీ కాగా అందులో 113ఫోన్లు, ఈ ఏడాది 40ఫోన్లు చోరీ కాగా 24ఫోన్లు రికవరీ చేయడం జరిగింది అని అన్నారు ఇప్పుడు పదమూడు ఫోన్ల ను బాధితులకు అందించడం జరిగింది అని పేర్కొన్నారు ఫోన్ల ను వాడుకోవడం లో ప్రతి ఒక్కరూ జాగ్రత్త గా ఉండాలి అని అన్నారు ఈ సందర్భంగా సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ ద్వారా మొబైల్ ఫోన్ల ను రికవరీ చేసిన కానిస్టేబుల్ మహమ్మద్ షాబిల్ ను డి ఎస్ పి, బాల కృష్ణ రెడ్డి, సీఐ సంతోష్ కుమార్ లు అభినందించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి..

★డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి
★మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్
★కుల్కచర్లలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ఃప్రజా సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. ధరణి స్థానంలో భూభారతిని ప్రారంభించినందుకు, ఎస్సీ వర్గీకరణకు జీవో విడుదల చేయడం పట్ల హర్షిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వం చేయని చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. రాబోయే రోజులలో కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మ శ్రీనివాస్, నాయకులు భాస్కర్, బాబు, భాను, చంద్రయ్య, బాలకృష్ణయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల కోసం మహాసభల పిలుపు

★ మేడ్చల్‌లో ఏప్రిల్ 22న గిరిజన సమాఖ్య మహాసభలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగిస్తున్న తెలంగాణ గిరిజన సమాఖ్య, మేడ్చల్ జిల్లాలో గిరిజన సమైక్య మహాసభలను ఏప్రిల్ 22న నిర్వహించనుంది. ఈ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా ఇంచార్జ్ తోటపల్లి శంకర్ పిలుపునిచ్చారు.మంగళవారం మూడు చింతలపల్లి మండలం కేశవరం గ్రామంలో, జిల్లా అధ్యక్షులు శ్యామలలత, కార్యదర్శి స్వరూప నాయక్ అధ్యక్షతన మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తోటపల్లి శంకర్ మాట్లాడుతూ, “తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలో అనేక గిరిజన సమస్యలపై పోరాటాలు నిర్వహించాము. గిరిజనుల హక్కుల సాధన, అభివృద్ధి కోసం ఈ మహాసభల ద్వారా భవిష్యత్తు కార్యాచరణకు దిశానిర్దేశం చేయనున్నాము” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలపై గిరిజన సమాఖ్య చేస్తున్న పోరాటాలకు మద్దతుగా ఉంటామని, సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, సీపీఐ మూడు చింతలపల్లి మండల కార్యదర్శి తప్పెట్ల రాములు గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, గిరిజన సమాఖ్య మూడు చింతలపల్లి మండల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్‌గా దాసరి వేణు, కో కన్వీనర్‌గా మూడావత్ రాజమణి, మండల కౌన్సిల్ సభ్యులుగా దాసరి రవి, దాసరి లక్ష్మి, దాసరి అంజమ్మ, దాసరి మల్లమ్మ, దాసరి లతలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః తల్లి మందలించిందన్న మనస్తాపంతో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న దారుణ ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మూడు చింతలపల్లి గ్రామానికి చెందిన బూరుగు అనిత?శంకరయ్య దంపతులకు ముగ్గురు సంతానం. చిన్న కొడుకు భాను ప్రసాద్ (21) మూడు చింతలపల్లి మండల కేంద్రంలోని ఓ కార్ సర్వీస్ సెంటర్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.సోమవారం రాత్రి భాను ప్రసాద్ పార్టీ చేసుకొని మద్యం సేవించి ఇంటికి చేరాడు. దీంతో తల్లి అతనిని మందలించింది. ఈ ఘటనతో మనోవేదనకు గురైన భాను ప్రసాద్, ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు తలుపులు తెరిచి చూడగా, అతను అప్పటికే ప్రాణాలు విడిచినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# టీబీ భాదితులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం కింద టిబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్లాన్ ఇండియా సంస్థ 'నిక్షయ్ మిత్ర' ముందుకు వచ్చి, తమ సహకారంతో నిర్వహించింది.ఈ సందర్భంగా రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ (టీబీ) డాక్టర్ రాజేశం మాట్లాడుతూ, “టీబీ వ్యాధి నుంచి రోగులు త్వరగా కోలుకోవాలంటే మందులతో పాటు పోషకాహారం కూడా తీసుకోవడం అత్యంత అవసరం” అని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ మాట్లాడుతూ, “టీబీ నివారణలో ముందస్తు నిర్ధారణ, పూర్తిగా మందుల వాడకం కీలకం. జిల్లాలోని ఆరు టీబీ యూనిట్లలో మొత్తం 750 మంది రోగులకు రెండు నెలల పాటు సరిపడా 15 వందల న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపట్టాం” అని తెలిపారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ (టీబీ) డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ, “ప్లాన్ ఇండియా సంస్థకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. నిక్షయ్ మిత్రలు...గా మరిన్ని (సంస్థలు) దాతలు ముందుకు వచ్చి టీబీ బాధితులకు ఆహార కిట్ల ద్వారా సాయం చేయాలని ఆశిస్తున్నాం” అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సత్యవతి, ఉప్పల్ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశీల్యా, ప్లాన్ ఇండియా సంస్థ ప్రాజెక్ట్ లీడర్ శ్రీ అభిలాష్, శ్రీనివాస్, వాసు ప్రసాద్ (జాయింట్ డైరెక్టర్, టీబీ సెల్), బోగ ప్రకాష్ (సూపర్వైజర్), జిల్లా టీబీ సిబ్బంది, పీహెచ్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో భారీ జాబ్‌మేళా

★ ఉచిత శిక్షణ, వసతి, భోజనం: జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక






మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (ఏప్రిల్,15):మేడ్చల్ జిల్లా నిరుద్యోగ యువత కోసం జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీ గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మేడ్చల్ జిల్లాలో గల బాచుపల్లిలోని మియాపూర్ ప్రధాన రోడ్డుపై ఉన్న వివిసీ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించనున్నారు.ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ (పురుషులు ? 30 ఖాళీలు, అర్హత: పదవ/ఐటీఐ/డిప్లొమా), ఆటోమోటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ (పురుషులు ? 30, ఇంటర్/డిప్లొమా/డిగ్రీ), కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్/షోరూమ్ హోస్ట్ (మహిళలు ? 60, ఇంటర్/డిప్లొమా/డిగ్రీ), స్పేర్స్ పికర్ (15, ఐటీఐ/ఇంటర్), టెలికాలర్ (15, ఇంటర్/డిగ్రీ), యాక్సెసరీస్ ఎగ్జిక్యూటివ్ (10, పదవ/ఐటీఐ) పోస్టుల భర్తీ జరుగుతుంది. ఎంపికైన అభ్యర్థులకు ఉచిత శిక్షణ, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని,వివిధ విభాగాల్లో కలిపి మొత్తం 160 ఖాళీలకు నియామకం జరుగనున్నాయని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి యం. రాధిక తెలిపారు.అభ్యర్థులు తీతీతీ.ఛరుఝఇజూౌడర్భ్యు.జ్యూఇజ్బ్యు.జౌరి.జీ వెబ్‌సైట్ ద్వారా జాబ్‌సీకర్ కార్డ్ కోసం ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 7729992061, 9246260743, 7386809422, 9866465024 నెంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# అఖిల భారత కిసాన్ సభ జిల్లా ప్రతినిధిగా జీ.సురేశ్‌కుమార్



కొడంగల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): అఖిల భారత కిసాన్ సభ జిల్లా ప్రతినిధిగా జీ.సురేశ్‌కుమార్ ఎన్నికయ్యారు. ఈ నెల 15, 16, 17 తేదిల్లో తమిళనాడులోని నాగపట్నంలో జరిగే అఖిల భారత 30వ కిసాన్ మహాసభలకు వికారాబాద్ జిల్లా ప్రతినిధిగా ఎంపికైనట్లు ఆయన తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రైతుల హక్కుల కోసం చట్టాలు, గిట్టుబాటు ధర కల్పించాలని పోరాటం కొనసాగించిన పోరాట యోధులు మహాసభలకు హాజరు కానున్నట్లు తెలిపారు.

# శామీర్పేట్ కట్టమైసమ్మ ఆలయంలో ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు



షామీర్పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 15):శామీర్పేట మండలంలోని బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు దంగుడుల మైసయ్య నిర్వహించిన అమ్మవారి పూజ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం, శామీర్పేట్ కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీజేపీ శామీర్పేట్ మండల అధ్యక్షులు కొరివి కృష్ణ, సీనియర్ నాయకులు పవన్ గౌడ్, నర్సింహులు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని శివ, బిజెవైఎం మండల అధ్యక్షుడు శరత్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లిస్తే ఎన్ని రుణాలైన ఇస్తాం

▶▶ అవసరం ఉన్న రైతులకు ట్రాక్టర్, కోళ్ల ఫెడ్‌లకు రుణాలిస్తాం

▶▶ పిఏసీఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి ▶▶ ఇందూరు రైతుకు పీఏసీఎస్ ద్వార ట్రాక్టర్ అందచేత



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15 ): రైతులు తీసుకున్న ధీర్ఘకాలిక , పంట రుణాలు సకాలంలో చెల్లిస్తే తట్టెపల్లి బ్యాంకు ద్వార ఎన్ని రుణాలైన ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యసాయ సహకార సంఘం చైర్మన్ లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల ఇందూరు గ్రామానికి చెందిన రైతు కుంటల ప్రవీన్‌కు బ్యాంకు ద్వార ట్రాక్టర్‌ను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు తట్టెపల్లి బ్యాంకు ద్వార రైతులకు రూ. 14కోట్ల రుణాలు అందచేయడం జరిగిందన్నారు.రైతులకు ఎకరాకు రూ. 40వేల నుండి రూ. 50వేల వరకు పంట రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంఘం అభివృద్ది చెందాలంటే రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్దితో పాటు సకాలంలో రుణాలు ఇచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. గతంలో తట్టెపల్లి బ్యాంకు ద్వార సుమారు 40 మంది గోర్రెలకు, మేకలకు, బర్రెలకు సుమారు కోటి 35 లక్షల రుణాలు అందచేయడం జరిగిందని చైర్మన్ తెలియచేశారు. అంతేగాకుండా రైతులకు సకాలంలో ఎరువులు కూడ అందచేయడం జరుగుతుందన్నారు. గతంలో తట్టెపల్లి సీఎస్‌సీఎస్ ద్వార ఎరువులు తీసుకరావడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇందూరు, ఆత్మార్, నాగులపల్లి, రుద్రారం, నర్సపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు చెప్పడంతో వెంటనే ఇందూరు, నాగులపల్లి గ్రామాలల్లో ఎరువుల సెంటర్‌లను ఏర్పాటు చేసి రైతులకు ఎరువులు అందచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం నిర్ణమించిన ధరలకే ఎరువులు అందచేశామని బ్యాంకు సీఈఓ రాజమౌళి తెలియచేశారు. ట్రాక్టర్‌లతో పాటు కోళ్ల ఫెడ్‌లు కూడ మంజురు చేయడం జరుగుతుందని అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తట్టెపల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందూరు నరేందర్, డైరక్టర్‌లు మల్లెశం, మొగులప్ప, చుక్కమ్మతో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం వేగవంతంగా సాగాలి


## – లబ్దిదారులను అన్ని విధాలా ప్రోత్సహించాలి – అధికారులను సూచించిన కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని కలెక్టర్ నారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం నాడు ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇళ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు ప్రారంభించేలా తగిన తోడ్పాటునందించాలన్నారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తిస్తూ, ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 78 వేల 788 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఇంకనూ అర్హులైన వారు ఎవరైనా తప్పిపోయి ఉంటే, అలాంటి వారిని గుర్తించి మంజూరీ పత్రాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నియోజక వర్గానికి ఆర్డీవోలు, స్పెషల్ ఆఫీసర్‌గా



ఉంటారని, ప్రతి 200 మంది లబ్దిదారులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించాలని, వారు ఎప్పటికప్పుడు పరిశీలించి నివేదికలివ్వాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశిత గడువులోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం రాజీవ్ యువశక్తి కార్యక్రమంపై సమీక్షిస్తూ శాఖల వారిగా వచ్చిన దరఖాస్తులను వెంటనే డాటా ఎంట్రీ చేయించి పరిశీలన ప్రక్రియను కుడా ప్రారంభించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ




కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): రాష్ట్ర ప్రభుత్వం కడ్తాల్ మండలంలో మోడల్ విలేజ్‌గా ఎంపిక చేసిన కొండ్రిగానిబోడ్‌తాండలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు మంగళవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వం మంజూరుచేసిన మొదటివిడత చెక్కులను అందజేసినట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈమేరకు శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు వారు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నట్లు కొండ్రిగానిబోడ్‌తాండకు చెందిన కాంగ్రెస్ నాయకులు వివరించారు.

## ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): ఫరూఖ్‌నగర్ మండల పరిదిలోని లింగారెడ్డిగూడ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో గ్యాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్ 1 అంగన్‌వాడీ టీచర్ మంజుల ఆద్వర్యంలో నిర్వహించిన గ్యాడ్యుయేషన్ డే లో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల మద్య కేక్ కట్ చేసిన అనంతరం పోషన పక్షం కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. గర్బిణులు, కిషోర బాలికలు, చిన్నారులు పోషకాలు గల ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రత, ప్రీస్కూల్ , రోజు తీసుకునే ఆహారపదార్థాల అంశాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవి, పంచాయితీ కార్యదర్శి అర్జున్, మాజీ వార్డు సభ్యులు రంగంపల్లి సురే ష్‌గౌడ్, రంగంపల్లి రమేశ్ గౌడ్, చీపిరి గణేష్ యాదవ్, శ్రీధర్‌గౌడ్, కృష్ణ యాదవ్, మల్లేష్, శంకరయ్య యాదవ్, ఏఎన్ఎం నిర్మల, ఆశావర్కర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కరణ్‌కోట్ ఎస్‌బిఐ బ్యాంకులో అగ్నిప్రమాదం

★షార్ట్‌సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం ★రూ.60లక్షల మేర ఆస్థి నష్టం







తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15):కరణ్‌కోట్ ఎస్‌బిఐ బ్యాంకులో మంగళవారం ఉదయం షార్ట్‌సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా చెలరేగిన మంటలతో బ్యాంకు మొత్తం బుగ్గిపాలైంది. గత మూడు రోజులుగా బ్యాంకుకు వరుసగా సెలవులు రావడంతో బ్యాంకు సిబ్బంది మంగళవార ం ఉదయం తొమ్మిది గంటల సమయంలో తాళాలు తీయగా దట్టమైన పొగ రావడంతో అప్రమత్తమైన సిబ్బంది వెంటనే ఫైర్ స్టేషన్‌కు, పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ సహాయంతో లోపట ఉన్న మంటలను అదుపు చేసి ఆర్పారు. అగ్నిప్రమాదం దాటికి బ్యాంకులో విలువైన డాక్యుమెంట్లతో పాటు ఫర్నిచర్ కంప్యూటర్,60 లక్షల వరకు నష్టం జరిగినట్లు బ్యాంకు మేనేజర్ భూవన్ మోహన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బ్యాంక్ మేనేజర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కరణ్‌కోట్ ఎస్ఐ పి.విఠల్ రెడ్డి తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం...

★డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి రాజ్ పేర్కొన్నారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన వార్వాల అంజిలయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఉండడంతో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్వాల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి

## మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నామని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పి7 రోడ్డులో గత కొన్ని రోజులుగా డ్రైనేజీ మురుగు రోడ్డుపై పారుతూ, స్థానిక ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడి సమస్యపై స్థానిక ప్రజల ద్వారా మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ కు ఫిర్యాదులు రావడంతో, వెంటనే కమిషనర్ స్పందించి మురుగు సమస్యను పరిష్కరించే విధంగా సిబ్బందికి ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ సిబ్బంది పి7 రోడ్డులో చేపట్టిన మురుగు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీలో నెలకొన్న ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సమస్యలపై సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలు, పారిశుద్ధ్య పనులకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.జల్ పల్లి మున్సిపాలిటీలో అనేక సమస్యలు ఉన్నాయని, వాటిని అంచలంచలుగా పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా కొన్ని ప్రాంతాలలో రోడ్లు, డ్రైనేజీ అవుట్ లైన్ లేక మురుగు సమస్య ఎక్కువగా ఉందని, సమస్యలను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తున్నామని, ప్రజలు కూడా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రతన్, శానిటేషన్ అధికారి శ్రీను, మున్సిపల్ జిహెచ్ఎంసి సూపర్వైజర్ బి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫ్యాన్సీ నెంబర్ పోటీపడ్డ వాహనదారులు

ఏకంగా రూ.12.49 లక్షలకు ఫ్యాన్సీ నెంబర్ దక్కించుకున్న కాంగురెంట్ డెవలపర్స్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): ఆర్టీఏ వాహనాల ఫ్యాన్సీ నెంబర్ తీసుకోవడంలో వాహనదారులు పెద్ద ఎత్తున ఆసక్తిని చూపారు. లక్షల రూపాయలను వెచ్చించి పోటాపోటీగా నెంబర్లను పొందారు. ఈ మేరకు డిప్యూటీ రవాణా శాఖ అధికారి సదానందం వివరాలను వెల్లడించారు. ఆర్టీఏ వాహనాల ఫ్యాన్సీ నెంబర్ తీసుకోవడంలోనూ పోటాపోటీగా రూ.12.49 లక్షలకు కాంగురెంట్ డెవలపర్స్ తీసుకున్నారు. రుద్రా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూ.8.50 లక్షలు, ఫియుజి సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.4.77 లక్షలు, ముంగి జ్యోతి రూ.2.81 లక్షలు, మారబోయిన మహేష్ కుమార్ రూ.1.99 లక్షలు, గుర్రం మిథున్ రెడ్డి రూ.1.32 లక్షలకు దక్కించుకున్నారు.

# మృతిరాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15) : మండల పరిదిలోని దేవునిపడకల్ గ్రామానికి చెందిన కానుగుల లక్ష్మమ్మ మంగళవారం మృతి చెందింది. లక్ష్మమ్మ మృతి విషయం తెలుసుకున్న దేవుని పడకల్ మాజీ సర్పంచ్ కాడమోని శ్రీశైలం బాదిత కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు లక్ష్మమ్మకు నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతురాలి దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారంగా 3వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా రామకృష్ణ పురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, శతబ్ది టౌన్ షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి తన వంతు సహకారంగా 4వేయిల రూపాయలు, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి 3వేయిల రూపాయల అర్థిక సహాయం మృతురాలి కుమారుడు కానుగుల బజారుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో దేవునిపడకల్ మాజీ సర్పంచ్ కడమోని శ్రీశైలం, కానుగుల బజారు, రాంపూర్ మాజీ సర్పంచ్ యాదయ్య, కానుగుల సత్యం, కానుగుల నర్సింహా, కానుగుల శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరిగూడ చెరువులో గుర్తుతెలియని వ్యక్తి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): కొత్తూర్ మండలం కుమ్మరిగూడ గ్రామశివారులోని గోధుమకుంట చెరువులో ఈనెల 14న సాయంత్రం గుర్తుతెలియని 33 సంవత్సరాల వయసుగల వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు కొత్తూర్ సి.ఐ తెలిపారు. చెరువులో వ్యక్తి మృతిచెంది పడివున్నట్లు అందిన సమాచారం మేరకు చెరువు వద్దకు వెళ్ళి స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయడం జరిగిందని, మృతుడి జేబులో ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా మృతుడు బీహార్ రాష్ట్రం వైశాలి జిల్లా అబాబకర్పూర్ గ్రామానికి చెందిన షఫీఆలం అని ఉన్నట్లు సి.ఐ వెల్లడించారు. ఈమేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందని, సదరు వ్యక్తి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉన్నట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు స్థానిక పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.

# భవిష్యత్ తరాలకు పునాది వేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

★అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న అందెలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):జ్ఞానం, సమానత్వం, స్వేచ్ఛ ప్రతి ఒక్కరి భవిష్యత్ తరాలకు అందేలా కృషిచేసిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందేలా శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపాలిటీలో సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో అందేలా శ్రీరాములు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అన్నగారిన వర్గాల కోసం ప్రతి ఒక్కరికి సమానత్వం, స్వేచ్ఛ లభించే విధంగా, భవిష్యత్ తరాలకు పునాది వేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వై నరసింహ, జి రవీందర్, మహేందర్, దానయ్య, కృష్ణ, యాదగిరి, శివకుమార్, దేవేందర్, శ్రీనాథ్, సాయి, రోహిత్, బాలయ్య, వినోద్, సురేందర్, కుమార్, గొరిగే మల్లేష్, గౌర మురళి, శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత శిఖరాలు చేరేలా విద్యాబోధనలు

★నారాయణ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15):ఉన్నత శిఖరాలు చేరేలా నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు చక్కని విద్యబోధనలు అందిస్తుందని స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నారాయణ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, ఆర్ అండ్ డి మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్లు వాణి, ప్రియాంక ముఖ్య అతిథులుగా హాజరై, పిపి టు నుండి ఒకటవ తరగతి, ఐదవ తరగతి నుండి హై స్కూల్ వచ్చిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ. విద్యార్థులు విద్యలోనే కాక అన్ని రంగాలలో అంచలంచలుగా అభివృద్ధి చెందాలని కోరారు. విద్యతోనే రేపటి భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రవికుమార్, డీన్ హరిబాబు, ఏవో రవిబాబు, వైస్ ప్రిన్సిపల్ స్నేహ, హరిత, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 15): గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కందుకూరులో చోటు చేసుకుంది. కొత్తగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాథోడ్ ఉమాదేవి ఫిర్యాదు మేరకు సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం శ్రీశైలం రహదారి కందుకూరు గేట్ నుండి హైద్రాబాద్ వేళ్లే దారిలో బాలాజీ వెంచర్ వద్ద వ్యక్తి చనిపోయాడని ఉమాదేవి సమాచారం మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది వెళ్లి చూడగా బట్టలు లేకుండా విగతజీవిగా ఒంటి నూనె అంటి ఉన్నదని, చుట్టుపక్కల వారిని అడగగా గంత కొన్ని రోజుల నుండి భిక్షాటన చేస్తూ తిరుగుతున్నాడని తెలిపారు. బడ దెబ్బతో మరణించి ఉండవచ్చని అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు.

# సన్న బియ్యం సహపంక్తి భోజనం

★కందుకూరు బీసీ నేత ఇంట్లో విందు భోజనం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం కార్యక్రమంలో కందుకూరులో మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. రేషన్ దుఖానం ద్వారా సన్నబియ్యం పొందిన ఎడ్ల మహేందర్ ముదిరాజ్, రాములు ఇంట్లో మధ్యాహ్నం భోజనం చేశారు. ఈసందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. ధనికుడు తినే అన్నం పేదోడు సైతం కడుపు నిండా తినాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని తెచ్చారని కొనియాడారు. సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేసేలా కాంగ్రెస్ నేతలు కృషి చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్, నాయకులు సరకొండ పాండు, సుధాకర్‌రెడ్డి, జగన్, ప్రశాంత్ కుమార్, గాదే కుమార్, అంజిరెడ్డి, కృష్ణ, జగదీష్, వెంకటేష్, అనిల్, మొయినుద్దీన్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన...

★లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో ఘనంగా సూపర్ ప్రైమరీ డే




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 15):బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలంపియాడ్ పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థుల సూపర్ ప్రైమరీ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి విద్యార్థులు చేసిన ప్రయోగాలు ప్రదర్శనలు సూపర్లను విశేషంగా ఆకర్షించాయి. పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ... ప్రైమరీ విద్యార్థులకు చిన్నప్పటి నుండి చదువు మీద సంపూర్ణ అవగాహన ఆసక్తి కలగజేస్తే ఆ విద్య నిరంతరం ఎదుగుతుందని అట్టి విద్యను మర్చిపోవడం జరగదని అన్నారు. అందుకే లార్డ్స్ విద్యాసంస్థ ప్రైమరీ చిన్నారులకు వినూత్న విద్యా విధానాన్ని అవలంబిస్తుందని తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... చిన్నపిల్లలు కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకున్న విద్య బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని ఐఐటీ లాంటి ప్రతిష్టాత్మక విద్యను ప్రాథమిక స్థాయిలో అందించడం గర్వకారణంగా ఉందని అన్నారు. పలువురు పేరెంట్స్ మాట్లాడుతూ.. లార్డ్స్ పాఠశాలలో నేర్పే చదువును చూస్తే పిల్లల భవిష్యత్తుపై సంపూర్ణ నమ్మకం ఏర్పడుతుందని ప్రైమరీ క్లాస్ సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్ధాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలంపియాడ్ ప్రిన్సిపల్ భానురు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా రమణ బాబు పుట్టినరోజు వేడుకలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బుద్ధి రమణ బాబు పుట్టినరోజు వేడుకలు మంగళవారం సద్గురు సాయిబాబా ఆలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరై, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మ, లక్ష్మి, శృతి, హైమావతి, శివాజీ, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ఏర్పోర్టు నోవాటెల్లో నిర్వహించిన సీఎల్పీ సమావేశం

## బిసమావేశానికి పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు, ఎమ్మెల్యేలు






శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) : శంషాబాద్ ఎయిర్పోర్ట్ నోవాటెల్ హెూటల్లో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధ్యక్ష తన సీఎల్పీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యేలు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు ప్రధాన అంశాలపై చర్చ కొనసాగిందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం, భూ భారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పెట్టుబడులే లక్ష్యంగా.. 8 రోజుల పాటు జపాన్ పర్యటనకు బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో సీఎంతో పాటు మంత్రి శ్రీధరాబాబు, ఇతర అధికారులు బయలుదేరి వెళ్లారు. పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో జపాన్ పర్యటన కొనసాగనుందని. ఒసాకాలో జరిగే ఇండస్ట్రియల్ ఎక్స్పోలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. టోక్యోలో పెట్టుబడులపై పలు పారిశ్రామికవేత్తలతో సమావేశం జరగ నుందన్నారు.

# కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం

## ★రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి బిజెపి కుట్ర: షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొత్తూర్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 15): కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే అన్నివర్గాల అభ్యున్నతి సాధ్యదుతుందని షాద్నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వరంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కేంద్రంలోని బిజెపి రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు సాగిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. కొత్తూర్ మండలం వై.ఎం తాండ, చింతగట్టు తాండ, పులిచెర్లకుంట తాండ, సిద్దాపూర్, ఎస్బి పల్లి, కొడిచెర్ల గ్రామాలలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.బి పల్లిలో అంబటి ప్రభాకర్, సిద్దాపూర్లో శేఖర్రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ, అర్హులైన ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, క్వింటాలు ధాన్యానికి 500రూపాయల చొప్పున బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ షాపుల లో సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. అధికార అహంకారంతో అమిత్షా అంబేద్కర్ను విమర్శించారని వీర్లపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి వల్ల డా.బి.ఆర్ అంబేద్కర్ సారథ్యంలో రూపుదిద్దుకున్న రాజ్యాంగ మూల సూత్రాలకు భంగం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని,రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని వీర్లపల్లి పేర్కొన్నారు. అనంతరం సిద్ధాపూర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు ఇస్తే బీఆర్ఎస్ నాయకులు పేదల నుంచి భూములను గుంజుకుందని విమర్శించారు. టిజిఐఐసి భూముల వ్యవహారంపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని ఈ భూముల వ్యవహారంలో జరిగిన అవకతవకలపై విచారణ సాగుతుందని, దోషులను ఎట్టి పరిస్థితులలో విడిచిపెట్టేది లేదని వీర్లపల్లి పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో కోట్లు కొల్లగొట్టి పెద్ద పెద్ద బంగ్లాలు కట్టిన వారిని చట్టం ముందు నిలబెడతామని ఆయన పేర్కొన్నారు. ఈ భూముల విషయం లో కాంగ్రెస్ పార్టీ పైన పార్టీ నేతల పైన నింధలు వేసే వారికి తగిన గుణపాఠం తప్పదని వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధపూర్ గ్రామానికి 100 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్రెడ్డి, జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ నియోజకవర్గ ఇన్చార్జి జైపాల్, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొంగల్ల హరినాథ్రెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, ఎస్బి పల్లి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, ఎమ్మె వెంకటయ్య,మల్లారెడ్డి, ఎమ్మె సత్తయ్య లింగారం సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు చూపించాలని లబ్దదారుల ఆందోళన



కందుకూరు, మేజర్న్యూస్ ( ఏప్రిల్ 15):పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు చూపించడం లేదని లబ్ధిదారులు ఆందోళన చేపట్టారు. మంగళవారం సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్రాజ్ ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాయలంలో బైఠాయించారు. ఈసందర్భంగా బాల్రాజ్ మాట్లాడుతూ...2007 సంవత్సరంలో 788 సర్వేనంబర్లో 283 మందికి, 2023 సంవత్సరంలో 107 సర్వేనంబర్లో 330 మందికి పట్టాలు ఇచ్చిన వారికి ఇప్పటి వరకు స్థలాలు చూపించడం లేదని అన్నారు. మూడు నెలల క్రితం ఆర్డీవో ఆదేశాలతో సర్వే చేసిన ఇంతవరకు స్థలాలు చూపించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. దీంతో తాహసీల్దార్ స్పందించి మూడు రోజుల్లో పరిష్కారం చూపిస్తామని హామి ఇచ్చినట్లు బాల్రాజ్ తెలిపారు. కార్యక్రమంలో అంజయ్య, శేఖర్, రాజు, రాములు ఆశోక్, రాములు, ఇందిరమ్మ, అంజమ్మ, సక్కుబాయి, శంకరమ్మ, కవిత, లక్ష్మీ, యాదమ్మ, జయమ్మ, అలివేలు, జంగమ్మ, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం సీఎం రిలీఫ్ పండ్

### ★ బీఆర్ఎస్ పార్టీ మండల మహిళా అద్యక్షులు తాండ్ర ఇందిర దేవేందర్



కందుకూరు, మేజర్న్యూస్ (ఏప్రిల్ 15): అనారోగ్యంతో బాధపడుతూ త్వరగా కోలుకోవడానికి వైద్యం చేయించుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ పండ్ నిరుపేదలకు వరంలాంటదని మజీ ఎంపీటీసీ తాండ్ర ఇందిర దేవేందర్ అన్నారు. మండలంలోని దాసర్లపల్లి తండాకు చెందిన నేనావత్ కేస్లీ, రామావత్ రవిలు సహాయ నిధికోసం దరఖాస్తు చేసుకోగా మంజూరు అయినాయి. కేస్లీ 58 వేల రూపాయలు, రవి 15 వేల రూపాయల చెక్కులను మంగళవారం మాజీ ఎంపీటీసీ ఇందిర, మాజీ సర్పంచ్ దేవేందర్ల చేతుల మీదుగా అందజేశారు. చికిత్స పొందుతూ.. ఆర్ధిక స్థోమత లేని కుటుంబాలని రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. అరుహలైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

## ముష్టి పల్లి గ్రామంలో నీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో చోరీ



జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( ఏప్రిల్:16): మండల పరిధిలోని ముష్టి పల్లి గ్రామము లో సోమవారం నాడు రాత్రి సమయములో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలు పడ్డారు అని గుడి పూజారి తెలిపారు. పూజారి మంగళవారం నాడు ఉదయం చౌదరి గూడెం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. స్థానిక ఎస్ ఐ విజయ్ ముష్టి పల్లి గ్రామానికి వెళ్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం ను సందర్శించి నట్లు ఎస్ ఐ తెలిపారు. ఎస్ ఐ విజయ్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం నాడు రాత్రి అందరూ పడుకున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిన ట్లు ఆయన తెలిపారు. పిర్యాదు లో పేర్కొన్నట్టు గా అర తులం బంగారం,10. తులాల వెండి, హుందిలోని అందాజ 20. వేల రూపాయల ను దొంగలు తీసుకెళ్లినట్లు గుడి పూజారి నర్సింలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్

## తెలంగాణ నిరుద్యోగ యువతకు
## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీపి కబురు

- జిల్లేడు- చౌదరి గూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వేంద్రము పల్లి రాజు.



జిల్లేడు- చౌదరి గూడెం, మేజర్ న్యూస్:( ఏప్రిల్: 16): రాష్ట్ర ప్రభుత్వ ము తీసు కున్న ఆర్థికంగా వెనుకబడిన ఎస్సి, ఎస్టీ, బి సి, మైనారిటీ వర్గాల వారికి స్వయం ఉపాధి కల్పిస్తామని గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మన ముఖ్యమంత్రి మాట ప్రకారం ప్రస్తుతం యువతకు మార్చి నెల 31. వరకు గడువు పెట్టారు. మళ్లీ రవంతన్న రాజీవ్ యువ వికాసం పతకము దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఈ నెల 24. వరకు గడువు పొడిగించే నందుకు జిల్లేడు చౌదరి గూడ మండల పరిధిలోని అన్ని గ్రామాల యువత తరుపున మన ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ శంకరన్న కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

## రాజేంద్రనగర్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్






శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 15) : రాజేంద్రనగర్ నియోజక వర్గం మౌళిక సదుపాయాలను మెరుగుపరచడం సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజేంద్రనగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ అన్నారు. శంషాబాద్లో కొత్వల్గుడా వద్ద హెచ్ ఎం డబ్ల్యు ఆధ్వర్యంలో రూ.82.16 కోట్లతో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ వద్ద నిర్మించనున్న 20 ఎం ఎల్డీ సామర్థ్యం గల ఎస్టీపీ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ కు మరియు రూ.21.86 కోట్ల తో 6 ఎంఎల్డీ సామర్థ్యం గల ఎస్టీపీ నిర్మాణలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా శంకుస్థాపన చేశారు. మౌళిక సదుపాయాలను పెంపొందించడానికి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగు నీటి వసతులు మరియు వీధి లైట్స్ ఏర్పాట్లులలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసే బాధ్యత తనకుందన్నారు. కాంట్రాక్టర్లు ఉన్నత ప్రమాణాలను పాటించాలని ఆయన సూచించారు. నియోజకవర్గం మోడల్గా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## స్వేచ్ఛ, సమానత్వమే అంబేద్కర్ జీవిత సూత్రాలు - పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి





ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15) : స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా అంటరానితనానికి వ్యతిరేకంగా అంబేద్కర్ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండల్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని, కుల, మత రహిత ఆధునిక భారతతేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారన్నారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు ఆయన చేసిన పోరాటం మరువలేనిదని తెలిపారు. యువత అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ గాంధారి లక్ష్మీ నారాయణ, చిన్న నరసింహులు గౌడ్, పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్‌రెడ్డి, నాయకులు భైరా ఐలయ్య, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కె.ఎం.రెడ్డి, జితేందర్ నాయక్, కృష్ణ మూర్తి పంతులు, శ్రీకాంత్ రెడ్డి, అల్వాల సంతోష్ గౌడ్, సుధాకర్ నాయక్, నల్లవెల్లి మురళి ముదిరాజ్, పాషం లక్ష్మణ్ యాదవ్, శ్రీధర్ గౌడ్, సంతోష్ నాయక్, ఉసికె రాఘవేందర్ రెడ్డి, కొమ్ముల ప్రశాంత్, విజయ్ గౌడ్, తిలక్ నాయక్, గాంధారి అశోక్, సహదేవ్, అక్షయ్, సుభాష్, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో పనులు పూర్తి చేస్తాం

**-మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ డివిజన్‌లో ఓంనగర్ కాలనీలోని ప్రధాన రోడ్డు, సీసీ రోడ్డు పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడం జరుగుతుందని మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ అన్నారు. మంగళవారం ఓంనగర్ కాలనీలోని సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యతను కల్పిస్తామని వెల్లడించారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15) : అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలని మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి కాచవాని సింగారంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబద్కేర్ సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ప్రపంచ దేశాలు కొనియాడుతున్న గొప్ప మేధావి అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అనంతరం పెరుమాండ్ల నరేష్, పెరుమాండ్ల ప్రభులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు పెరుమాండ్ల సుదర్శన్, కిన్నెర లక్ష్మి శ్రీ, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నాగులపల్లి నవీన్, ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల నరేష్, మాజీ అధ్యక్షుడు చుంచు నవీన్, నాయకులు ఎన్.శ్రీనివాస్, కిన్నెర రత్నాకర్, చుంచు నాగరాజు, కిన్నెర రవీందర్, ఎండి ముస్తఫా, పెరుమాండ్ల జంగయ్య, కిన్నెర నర్సింహా చుంచు సన్ని, కిన్నెర కమాలాకర్, బండిరాల మధు, గ్యార వెంకటేష్, మంద రాజు తదితరులు పాల్గొన్నారు.

## యంనంపేట్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15) : పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ నర్రి శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ ఎసీ సెల్ జిల్లా నాయకులు వి.ప్రవీణ్ కుమార్, నాయకులు పత్తెపు శ్రీహరి, బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిసాల రాజేష్ కుమార్, నాయకులు నర్రి కాశయ్య కురుమ, పోలగోని రాజేష్ గౌడ్, దర్శన్, స్ఫూర్తి ఆర్గనైజేషన్ అధ్యక్షుడు కుంటోళ్ళ యాదగిరి తదితర నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# అందరివాడు అంబేద్కర్‌డు

**- పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి**



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 15) : కొందరివాడు కాకుండా అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించి ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహేబ్ అంబేద్కర్ అని పోచారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీలో డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదరికంలో జన్మించి నేడు ప్రపంచ దేశాలు కీర్తించే విధంగా ఎదగడం ఈ దేశానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. నేడు అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రపంచ దేశాలు ఘనంగా జరుపుకుంటున్నాయని అన్నారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరునికి హక్కులు కల్పించిన మహానుబావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జయంతి వేడుకలకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపిన ధాన్‌గట్ల అరుణ్ కుమార్, గోనె నరేందర్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): భారతరత్న డాక్టర్ బీఆర్ అంబే డ్కర్ ప్రజా సేవ సంఘం ఆధ్వర్యంలో అంబే డ్కర్ జయంతి ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు ధాన్‌గట్ల అరుణ్ కుమార్, గోనె నరేందర్‌లు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ప్రజా సేవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేరకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తమ కమిటీ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుంచి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలి

**-బీజేఎంసీ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 15): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పార్టీ కార్పోరేషన్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజ్ అన్నారు. మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ రజతోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సన్నాహలు చేయడం జరుగుతుందన్నారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, ఆర్గనైజేషన్ కార్యదర్శి గంగని రవికుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, సుధాకర్‌గౌడ్, వెంకటేష్,చంద్రశేఖర్, మహేష్, కీర్తికాంత్, మహేందర్, గోవర్ధన్, పెంటయ్య, ఇంతియాజ్, సందీప్, యాదగిరి, ఉదయ్, హరి, మాధవి, మల్లేశ్వరి, జ్యోతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమైక్యతతోనే కాలనీలు శరవేగంగా అభివృద్ధి

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సమైక్యతతోనే కాలనీలు శరవేగంగా అభివృద్ధి చెందుతా యని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ అన్నారు. సోమ వారం రాత్రి నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నెహ్రూనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రెసిడెంట్ మల్లికార్జున్, జనరల్ సెక్రటరీ చిలుక సుధా కర్ తో పాటు ఇతర సభ్యులను, కార్పొరేటర్ దంపతులు శాలువాలతో సన్మానించి అభి నందించారు. తమ కాలనీలో వివిధ అభివృ ద్ధి పనులను పూర్తి చేసినందుకు, కాలనీ వాసులు కార్పొరేటర్ దంపతులను పూల మాల, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కార్పొరే టర్ మాట్లాడుతూ..చిన్నా పెద్దా, యువత, మహిళలు అందరూ ఈ సమావేశంలో పాల్గొ నడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశం ఎటు పోతుందో కూడా పట్టించుకోని వారు చాలా మంది ఉంటారు. వారంతా మిమ్మల్ని చూసి నేర్చుకోవాలన్నారు. నిత్యం సెల్ ఫోన్, సోషల్ మీడియాతో బిజీ బిజీగా గడిపేస్తు న్నారు. ఇంట్లో ఎదురుగా ఉన్న మనుషుల్ని కూడా ఈ రోజుల్లో పలకరించే పరిస్థితు లలో నేడు అనేక మంది ఉన్నారన్నారు. కాలనీ వాసులు అందరూ ఒకే దగ్గర సమావేశమై కాలనీ అభివృద్ధి గురించి మాట్లాడుకోవడం నిజంగా అభినందనీయమ న్నారు. గత 30 సంవత్స రాలుగా వరుసగా ప్రెసిడెంట్ గా మల్లికార్జున్, సెక్రటరీగా సుధాకర్ లనే కాలనీవాసులు ఎన్నుకోవడం అనేది కూడా వాళ్ళ పని తీరుపై స్థానికులకు ఉన్న అపార మైన నమ్మకమన్నారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల పని తీరును కార్పొరేటర్ ప్రశంసించారు.

## దట్టమైన అడవుల్లో మా యాత్ర పుస్తకావిష్కరణ : నర్మదారెడ్డి

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా , శ్రీసాంస్కృతిక కళాసారథి సింగపూర్, వంశీ ఇంర్నేషనల్ ఇండియా ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో శ్రీవిశ్వావసు ఉగాది వేడుకలు జరిగాయి. ఏపీ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, బీఎస్‌సీపీఎల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఛైర్మెన్ బొల్లినేని కృష్ణయ్య ,సినీగేయ రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, డా.వంశీ రామరాజు, తదితర అతిథులు రచయిత్రి నర్మదారెడ్డి రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.'దట్టమైన అడవుల్లో మా యాత్ర ' పుస్తకాన్ని ఆవిష్కరించారు ఈ పుస్తకాన్ని యాత్రా రచయిత్రి నర్మదారెడ్డి రచించారు. ఇది నర్మదారెడ్డి 6వ పుస్తకం! 183దేశాలను ఈ రచయిత్రి పర్యటించారు. సంస్థనిర్వహించిన ఈ వేడుకల్లో జరిగిన కవిసమ్మేళనంలో నర్మదారెడ్డి కవితాగానం చేసారు.నిరంతరం ప్రపంచదేశాలను పర్యటించడం తన హాబీ అని రచయిత్రి నర్మదారెడ్డి పేర్కొన్నారు.

## మండువేసవిలో 'మారేపల్లి' పద్యాల పన్నీటిజల్లు!

రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : డా.మారేపల్లి షట్వర్థన్ సంపూర్ణ శతావధానం మండువేసవిలో పద్యాల పన్నీటిజల్లులా సాగింది. ఈ కార్యక్రమం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో మూడురోజుల పటు పండుగ వాతావరణంలా సాగింది. 108మంది ప్రాశ్నికులు పాల్గొన్నారు. డా.మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి అధ్యక్షత వహించారు. యు.దుర్గాప్రసాదరావు(విశ్రాంత న్యాయమూర్తి), పూర్వ వీసీ ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వీసీ ఆచార్య డా.వెలుదండ వనం జ్వాలా నరసింహారావు అతిథులుగా పాల్గొన్నారు.